



తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక






ఆంధ్రప్రదేశ్ సంపుటి:05 సంచిక :102 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజీలు : 10, వెల. 6రూ/ గురువారం 05 ఫిబ్రవరి 2026




# వెనుకబడిన వర్గాలను మైక్రో ఎంట్రప్రెన్యూర్లుగా తీర్చిదిద్దాలి

**-ఆదరణ-3 ద్వారా కులవృత్తులకు ఆధునిక పరికరాల పంపిణీకి చర్యలు**
**-రూ.60 కోట్ల సాస్కీ నిధులతో బీసీ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణం**
**-బీసీ హాస్టళ్లలో మార్చిలోగా ఆర్వో ప్లాంట్ల ఏర్పాటుకు నిర్ణయం**
**-6 జ్యోతిరావు పూలే రెసిడెన్షియల్ స్కూళ్లను జూనియర్ కాలేజీలుగా అప్‌గ్రేడ్**

వెనుకబడిన వర్గాలను (బీసీ) కేవలం సంక్షేమ లబ్ధిదారులుగా పరిమితం చేయకుండా, వారిని సూక్ష్మ పారిశ్రామికవేత్తలుగా (మైక్రో ఎంట్రప్రెన్యూర్లు), ఎంఎస్ఎంఈలుగా తీర్చిదిద్దడమే లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ఇందుకు అనుగుణంగా పటిష్టమైన కార్యాచరణ రూపొందించాలని అధికారులను ఆదేశించారు. బుధవారం సచివాలయంలో బీసీ సంక్షేమ శాఖపై ఆయన ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. కులవృత్తుల వారికి ఆధునిక సాంకేతికతను అందించే లక్ష్యంతో 'ఆదరణ-3' పథకం ద్వారా ఆధునిక పనిముట్లను పంపిణీ చేసేందుకు వెంటనే చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి సూచించారు. విద్యా రంగంలో బీసీ విద్యార్థులకు అత్యుత్తమ మౌలిక వసతులు కల్పించడంపై సమీక్షలో ప్రధానంగా చర్చించారు. రాష్ట్రంలో రూ. 60 కోట్ల సాస్కీ (ూూూఖ×) నిధులతో కొత్తగా బీసీ రెసిడెన్షియల్ పాఠశాలలు, హాస్టళ్ల నిర్మాణాన్ని చేపట్టాలని సీఎం ఆదేశించారు. ఇప్పటికే ఉన్న 814 బీసీ సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు సురక్షితమైన తాగునీరు అందించేందుకు రూ. 17 కోట్ల వ్యయంతో మార్చిలోగా ఆర్వో ప్లాంట్లను ఏర్పాటు చేస్తామని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. హాస్టళ్లలో పారిశుధ్యం, విద్యార్థులకు అందించే ఆహారం నాణ్యత విషయంలో ఏమాత్రం రాజీ పడొద్దని, అత్యుత్తమ ప్రమాణాలు పాటించాలని చంద్రబాబు స్పష్టం చేశారు. విద్యార్థుల ఆరోగ్యం, విద్యాబోధన వంటి అన్ని అంశాల్లోనూ ఉత్తమ పద్ధతులను (బెస్ట్ ప్రాక్టీసెస్) అనుసరించాలని సూచించారు. విద్యార్థుల విద్యాపరమైన పురోగతిని పర్యవేక్షించేందుకు వీలుగా అపార్ (APAR) ఐడీలను నమోదు చేసి, అనుసంధానం చేయాలని ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా నిర్మాణ దశలో ఉన్న బీసీ భవనాల పనులను వేగవంతం చేసి పూర్తి చేయాలన్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే పేరుతో నడుస్తున్న 6 రెసిడెన్షియల్ పాఠశాలలను జూనియర్ కళాశాలల స్థాయికి అప్‌గ్రేడ్ చేయాలని నిర్ణయించారు. రాబోయే రోజుల్లో ప్రతి నియోజకవర్గంలో ఒక బీసీ రెసిడెన్షియల్ పాఠశాల ఏర్పాటు చేసే ఆలోచన ఉందని ముఖ్యమంత్రి వెల్లడించారు. బీసీ స్టడీ సర్కిళ్లను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలని, కూటమి ప్రభుత్వం వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని, వారికి ప్రయోజనం చేకూరేలా పథకాలు రూపొందించాలని చంద్రబాబు దిశానిర్దేశం చేశారు.

# రాష్ట్రంలో జంగిల్ రాజ్ నడుస్తోంది

**- మాజీ మంత్రి అంబటి రాంబాబు కుటుంబాన్ని పరామర్శించిన జగన్**
**- మూడేళ్లలో తిరిగి అధికారంలోకి వస్తామని కూటమికి ఘాటు హెచ్చరిక**
**-టీడీపీ శ్రేణుల దాడిలో ధ్వంసమైన అంబటి ఇంటిని, వాహనాలను పరిశీలన**
**-తిరుమల నెయ్యి వివాదంపై స్పందిస్తూ చంద్రబాబుపై విమర్శలు**



గుంటూరులో మాజీ మంత్రి అంబటి రాంబాబు కుటుంబాన్ని వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన కూటమి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఖూనీ అయిపోయిందని, జంగిల్ రాజ్ నడుస్తోందని జగన్ తీవ్రంగా విమర్శించారు. దాడులు చేసిన వారిని వదిలేసి, బాధితులపైనే కేసులు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం నాడు గుంటూరు పర్యటనలో భాగంగా, ఇటీవల దాడికి గురైన అంబటి నివాసానికి వెళ్లిన జగన్, ధ్వంసమైన ఇంటిని, వాహనాలను పరిశీలించారు. గుడి నుంచి వస్తున్న అంబటిపై టీడీపీ కార్యకర్తలు కర్రలు, రాళ్లతో దాడి చేశారని, పోలీసుల సమక్షంలోనే కార్లను పగలగొట్టారని ఆరోపించారు. బాధితుడైన అంబటిని అరెస్ట్ చేసి, దాడి చేసిన వారికి స్టేషన్ బెయిల్ ఇవ్వడం దారుణమని అన్నారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ, "ఇలాంటి దాడులతో వైసీపీ నాయకులను భయపెట్టగలమనుకుంటే మీ అంత మూర్ఖుడు లేడు. ఎల్లకాలం ఇదే ప్రభుత్వం ఉండదు. మూడేళ్లలో మా ప్రభుత్వం వస్తుంది. అప్పుడు వడ్డీతో సహా చెల్లిస్తాం" అంటూ చంద్రబాబు ప్రభుత్వానికి ఘాటు వార్నింగ్ ఇచ్చారు. చేసిన తప్పులకు చంద్రబాబు, పవన్ కల్యాణ్, నారా లోకేశ్ లెక్కలు చెల్లించాల్సి ఉంటుందని హెచ్చరించారు. అనంతరం తిరుమల నెయ్యి వివాదంపై కూడా జగన్ స్పందించారు. నెయ్యిలో ఎలాంటి కల్తీ జరగలేదని ల్యాబ్ నివేదికలు స్పష్టం చేశాయని, కేవలం తిరుమల ప్రతిష్ఠను దెబ్బతీసేందుకే చంద్రబాబు కుట్రపూరితంగా తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు.

# ప్రభుత్వాలు శాశ్వతం కాదు...

**-రాజ్యసభలో కమల్ హాసన్ తొలి ప్రసంగం**

**-రాజ్యసభలో తొలిసారి ప్రసంగించిన నటుడు, ఎంపీ కమల్ హాసన్**
**-సినిమా ద్వారానే తాను పార్లమెంటుకు వచ్చానని వెల్లడి**
**-ఏ ప్రభుత్వమూ శాశ్వతం కాదని, అధికారం అశాశ్వతమని వ్యాఖ్య**
**-ద్రావిడ నేతలు పెరియార్, అన్నాదురైలను గుర్తు చేసుకున్న కమల్**
**-ప్రగతిశీల ప్రజాస్వామ్యంతో యువత ఎదగాలని పిలుపు**




ప్రముఖ నటుడు, మక్కల్ నీది మయ్యం (ఎంఎన్ఎం) అధినేత కమల్ హాసన్ రాజ్యసభలో తన తొలి ప్రసంగంతో ఆకట్టుకున్నారు. బుధవారం నాడు బడ్జెట్ సమావేశాల్లో భాగంగా రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై జరిగిన చర్చలో ఆయన పాల్గొన్నారు. ఏ ప్రభుత్వమూ శాశ్వతం కాదని, అధికారం ఎవరికీ శాశ్వతం కాదనే విషయాన్ని గుర్తుంచుకోవాలని ఆయన హితవు పలికారు. "వివిధ రంగాలకు చెందిన వారు తమ ప్రజల తరఫున మాట్లాడేందుకు ఈ సభలోకి ప్రవేశించడానికి అనేక ద్వారాలు తెరుచుకుంటాయి.

# తెలంగాణలో సనాతన ధర్మంపై జరిగే దాడులను సహించేది లేదు -: నితిన్ నబీన్ హెచ్చరిక

**ముస్లిం ఓటు బ్యాంకు కోసం కాంగ్రెస్ ఆరాటపడుతోందని ఆరోపణ**
**హిందూ దేవాలయాలపై దాడులు జరుగుతుంటే నోరు మెదపడం లేదని ఆగ్రహం**
**రేవంత్ రెడ్డి ప్రభుత్వం బుజ్జగింపు రాజకీయాలు చేస్తోందని విమర్శలు**

రాష్ట్రంలో సనాతన ధర్మం మీద జరిగే దాడులను ఎట్టి పరిస్థితుల్లో సహించబోమని బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ హెచ్చరించారు. మహబూబ్ నగర్‌లోని ఎంవీఎస్ డిగ్రీ కళాశాల మైదానంలో జరిగిన 'విజయ సంకల్ప్' సమ్మేళనంలో ఆయన మాట్లాడుతూ, ముస్లిం ఓటు బ్యాంకు కోసం కాంగ్రెస్ ఆరాటపడుతోందని మండిపడ్డారు. రాష్ట్రంలో హిందూ దేవాలయాలపై దాడులు జరుగుతున్నా నోరు మెదపడం లేదని, ఆలయాల భూములు ఆక్రమిస్తున్నారని ఆరోపించారు. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ఎందరో పోరాడారని అన్నారు. హైదరాబాద్ విముక్తి కోసం సర్దార్ వల్లభాయ్ పటేల్ కృషి చేశారని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం బుజ్జగింపు రాజకీయాలు చేస్తోందని ఆరోపించారు. వక్ఫ్ బోర్డును బలోపేతం చేసేందుకు చూస్తోందని అన్నారు. బలహీనవర్గాలకు న్యాయం జరగలేదని, ఎస్సీ, ఎస్టీ సంక్షేమ పథకాల నిధుల్లో ప్రభుత్వం కోత విధిస్తోందని ఆరోపించారు. ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. ఎన్నికల హామీలను తుంగలో తొక్కిందని మండిపడ్డారు. రైతు భరోసా, రుణమాఫీ, వ్యవసాయ కూలీలకు ఇచ్చిన హామీలు కూడా నెరవేరలేదని అన్నారు. ఎస్సీలు, ఆదివాసీలు, బీసీలను తెలంగాణ ప్రభుత్వం మోసం చేసిందని విమర్శించారు. రాష్ట్రంలో అభివృద్ధి పనులు, బిల్లుల మంజూరుకు ఆర్ఆర్ ట్యాక్స్ చెల్లించవలసి వస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. అవినీతి, కమీషన్ల ప్రభుత్వాన్ని కూకటివేళ్లతో పెకిలించాలని అన్నారు. ప్రతి ఒక్కరికి న్యాయం జరగాలంటే మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీని గెలిపించాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు ప్రాధాన్యత ఇస్తోందని, అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేస్తున్నట్లు చెప్పారు. తెలంగాణలో రైల్వే పనులకు రూ. 5,400 కోట్లకు పైగా కేటాయించామని, మూడు హైస్పీడ్ రైల్ రైళ్లను ఇచ్చామని గుర్తు చేశారు. ప్రపంచవ్యాప్తంగా మోదీ ప్రభుత్వం పట్ల ఆదరణ పెరుగుతోందని అన్నారు. ఈయూతో ఒప్పందం చేసుకుని దేశాభివృద్ధికి కృషి చేస్తున్నామని అన్నారు




# కేసీఆర్.. నువ్వేలా జాతిపిత అవుతావు?: రేవంత్ రెడ్డి

**-పదేళ్లు అధికారంలో ఉండి రాష్ట్రాన్ని దోచుకున్నారని మండిపాటు**
**-మొగుడు పెళ్లాం మాట్లాడుకున్నా ఫోన్ ట్యాపింగ్ చేశారని ఆగ్రహం**
**-బీఆర్ఎస్ నాయకులు దోపిడీదారులు అంటూ విమర్శలు**




"భార్యాభర్తలు మాట్లాడుకుంటే దొంగచాటుగా విన్న సన్నాసివి, నువ్వేలా జాతిపిత అవుతావు?" అని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై సీఎం రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఫోన్ ట్యాపింగ్ కేసును ఉద్దేశించి ఆయన ఘాటు వ్యాఖ్యలు చేశారు. నల్గొండ జిల్లా మిర్యాలగూడలో బుధవారం జరిగిన 'ప్రజా పాలన ప్రగతిబాట' భారీ బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా కేసీఆర్ కుటుంబంపై, బీఆర్ఎస్ నేతలపై నిప్పులు చెరిగారు. కొంతమంది 'జాతిపిత'ను విచారిస్తారా అని అడుగుతున్నారని, అసలు "ఎవరికిరా నువ్వు జాతిపిత? నీ జాతికి నువ్వు పిత కావొచ్చు.. మాకు కాదు" అని రేవంత్ రెడ్డి అన్నారు. "ఆంధ్రప్రదేశ్‌లో పార్టీ మొత్తం కనుమరుగైనా తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన సోనియమ్మ తెలంగాణ తల్లి అవుతుంది. తెలంగాణ కోసం సర్వం త్యాగం చేసిన ప్రొఫెసర్ జయశంకర్ జాతిపిత అవుతాడు.

# కేసీఆర్.. నువ్వేలా జాతిపిత అవుతావు?:

లులి, సన్నాసి, దొంగ అయిన నువ్వెలా జాతిపిత అవుతావు?" అంటూ కేసీఆర్‌ను ఉద్దేశించి తీవ్ర పదజాలంతో విమర్శించారు. ఫోన్ ట్యాపింగ్ అంశంపై మాట్లాడుతూ.. "అన్నం తినేవాళ్లు ఎవరైనా భార్యాభర్తలు మాట్లాడుకుంటే వింటారా? సిగ్గుతో తలదించుకోవాలి. నిజానికి కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు ముఖాలకు ముసుగులు తొడిగి పోలీసులు విచారణకు తీసుకురావాల్సింది" అని వ్యాఖ్యానించారు.

తాము జాతిపిత అయితే కేసీఆర్ ఎర్రవల్లి ఫామ్‌హౌస్, కేటీఆర్ జన్వాడ ఫామ్‌హౌస్, హరీశ్‌రావు మొయినాబాద్ ఫామ్‌హౌస్‌లతో పాటు వేల కోట్ల ఆస్తులను తెలంగాణ ప్రజలకు రాసిస్తారా అని సవాల్ విసిరారు. తెలంగాణ ఉద్యమకారుడు శ్రీకాంతాచారి తల్లి శంకరమ్మకు కనీసం చిన్న పదవి కూడా ఇవ్వలేదని ఆరోపించారు.

స్థానిక నేతపై విమర్శలు, అభివృద్ధి పనులకు శ్రీకారం సభకు ముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మిర్యాలగూడలో రూ.200 కోట్లతో నిర్మించ తలపెట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌కు శంకుస్థాపన చేశారు. అనంతరం మహిళా సంఘాలకు చెక్కులు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావును 'నమ్మకద్రోహి', 'నక్క జిత్తుల వ్యక్తి' అని అభివర్ణించారు. "జానారెడ్డి చెప్పులు, నీళ్లసీసాలు మోసిన భాస్కర్‌రావు, ఎమ్మెల్యేగా గెలిచాక ఆత్మగౌరవాన్ని ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో కేసీఆర్ పాదాల దగ్గర పెట్టాడు. అలాంటి వ్యక్తికి మళ్లీ ఓటేస్తారా? గంగిరెద్దుల్లా ఓట్లు అడగడానికి వస్తే కర్రు కాల్చి వాత పెట్టండి" అని ప్రజలకు పిలుపునిచ్చారు.

**ప్రభుత్వ పథకాలే గెలిపిస్తాయి**

తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చూసి మున్సిపల్ ఎన్నికల్లో తీర్పు ఇవ్వాలని ప్రజలను కోరారు. "పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదు. మేము లక్షలాది కార్డులిచ్చి సన్న బియ్యం అందిస్తున్నాం. ప్రతి ఇంటికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, రైతులకు ఎకరానికి రూ.6 వేల రైతు భరోసా, రూ.500 బోనస్‌తో పాటు రుణమాఫీ చేశాం. 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశాం" అని ప్రభుత్వ విజయాలను వివరించారు. ఓటు వేసే ముందు ఈ పథకాలన్నింటినీ గుర్తు చేసుకోవాలని కోరారు. మున్సిపల్ శాఖ తన వద్దే ఉందని, కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తే పట్టణాలను అద్దంలా తీర్చిదిద్దే బాధ్యత తనదని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎంపీ రఘువీర్ రెడ్డి, ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు.

# కలెక్టర్ రాజాబాబుని మర్యాదపూర్వకంగా కలిసిన దేవళ్ల భాస్కర్ రావు



ఒంగోలు,

ప్రకాశం జిల్లా కలెక్టర్ పి రాజా బాబుని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ దేవళ్ళ భాస్కర్ రావుతో పాటు ఒంగోలు మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ జనసేన జిల్లా ఉపాధ్యక్షులు చిట్టెం ప్రసాద్ మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఉలవపాడు మండల జనసేన నాయకులు కేసవరపు లక్ష్మణ్ కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వడ్డెర జాతి సమస్యల పరిష్కారానికి వారి జీవన ప్రమాణాలు సంక్షేమం సంబంధించిన పలు కూటమి ప్రభుత్వ నిర్ణయాలు పట్ల కలెక్టర్ రాజాబాబు తో భాస్కర్ రావు సమాలోచనలు జరిపారు.

# తెట్టు హైస్కూలుకు బీరువా బహుకరణ





గుడ్లూరు,

తెట్టు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోషల్ స్కూల్ అసిస్టెంట్ గా పనిచేస్తూ గత సం.. ఏప్రిల్ నెలలో పదవి విరమణ పొందిన పంకా మాలకొండయ్య బుధవారం పాఠశాలకు 10 వేల రూపాయల విలువైన ఇనుప బీరువాను బహుకరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిట్టేల చిన్నయ్య మరియు పాఠశాల ఉపాధ్యాయులు కలసి పంకా మాలకొండయ్యని ఘనంగా సన్మానం చేసి ధన్యవాదాలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ నిర్మాణానికి భూమి పూజ...!

## - రూ.20 లక్షల వ్యయంతో నూతన భవనం- మెరుగైన సేవలు అందిస్తాం

## - తాండ సర్పంచ్ రామావత్ భీమి బాయి



దజహీరాబాద్:)

సంగారెడ్డి జిల్లా కోహిర్ మండల పరిధిలోని పిచెర్యాడి పాత తాండలో గ్రామ పంచాయతీ నూతన భవన నిర్మాణానికి బుధవారం భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. జాతీయ ఉపాధి హామీ పథకం (ఎన్.ఆర్.ఈ.జీ.ఎస్) నిధుల నుంచి సుమారు రూ.20 లక్షల వ్యయంతో ఈ భవనాన్ని నిర్మించనున్నారు. గ్రామ సర్పంచ్ రామావత్ భీమి బాయి, భూమి అధికారులు గ్రామస్తులతో కలిసి భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. గ్రామస్తులకు మెరుగైన సేవలు అందించడంతో పాటు పాలనను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు అత్యాధునిక వసతులతో భవనాన్ని నిర్మించనున్నట్లు తెలిపారు. నిర్ణీత కాల వ్యవధిలో నాణ్యతా ప్రమాణాలతో భవన నిర్మాణాన్ని పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కె.శ్వేత, పంచాయతీ రాజ్ ఏఈ శశి కుమార్, కోహిర్ మండల కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు రాథోడ్ వినోద్ కుమార్, మాజీ సర్పంచ్ చవాన్ చందర్, వార్డు సభ్యులు రవీనా సంజు రాథోడ్, రామావత్ హస్లీ బాయి, చవాన్ అనూష బాయి, రామావత్ నర్సిములు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు రామావత్ మంగు, కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీ అభ్యర్థి రాథోడ్ గోపాల్, మద్రి మాజీ ఎంపీటీసీ గొల్ల శ్రీనివాస్ యాదవ్‌తో పాటు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రభుత్వాలు శాశ్వతం కాదు..

నాకు మాత్రం సినిమా ద్వారా ఆ ద్వారం తెరుచుకుంది" అని కమల్ హాసన్ తన ప్రసంగాన్ని ప్రారంభించారు. తనకు మద్దతిచ్చిన తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె. స్టాలిన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. పెరియార్, సి.ఎన్. అన్నాదురై, మహాత్మా గాంధీ వంటి మహనీయుల ప్రభావం తన ఆలోచనలు, రాజకీయాలపై ఉందని పేర్కొన్నారు. "మా భాష, సంస్కృతి, హక్కులపై ఎలాంటి దాడి జరిగినా ఎదుర్కోవాలని నేర్పిన సి.ఎన్. అన్నాదురై నాకు తమిళాన్ని పరిచయం చేశారు" అని కమల్ గుర్తుచేసుకున్నారు. ప్రజాస్వామ్యంపై మాట్లాడుతూ, "ఈ ప్రజాస్వామ్య రథం భేదాభిప్రాయాలను అధిగమించి ముందుకు సాగాలి కానీ, ప్రజలను అణచివేయకూడదు. దానిని మేము అనుమతించం" అని హెచ్చరించారు. ప్రపంచ చరిత్రలో ఏ ప్రభుత్వమూ శాశ్వతంగా నిలవలేదని, ప్రస్తుత ప్రభుత్వం కూడా అందుకు అతీతం కాదని స్పష్టం చేశారు. "పిల్లలు గమనిస్తున్నారు, జెన్-జీ తరం చూస్తోంది. ఎదుగుతున్న ప్రగతిశీల ప్రజాస్వామ్యంతో పాటు వారిని కూడా ఎదగనివ్వండి. అప్పుడే రేపటి భవిష్యత్తు మనదవుతుంది" అని యువతకు పిలుపునిచ్చారు. కమల్ హాసన్ ప్రసంగానికి సభ్యుల నుంచి మంచి స్పందన లభించింది.

# కేంద్ర బడ్జెట్లో దళితులకు అన్యాయం



సంగారెడ్డి)

కేంద్ర బడ్జెట్లో దళితులకు ప్రత్యేక ప్యాకేజీ కేటాయించకపోవడంతో మరోసారి బిజెపి పార్టీ దళితుల వ్యతిరేక పార్టీ అని రుజువైంది. ఇ సందర్భంగా సంగారెడ్డి జిల్లా ఎస్సి ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ మనిటరింగ్ కమిటీ సభ్యులు కాశపాగ ఇమ్మయ్య మాట్లాడుతు

2026 ఒ 27 ఫిబ్రవరి 1 నాడు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో దళితులకు ప్రత్యేక ప్యాకేజీ కేటాయించకపోవడాన్ని దళిత సంఘాలుగా మేము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం అన్నారు.. జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు పెంచి సంక్షేమ పథకాలు అమలు చేయాలని దళిత సంఘాలుగా పార్లమెంట్ సమావేశాల సందర్భంగా వినతి పత్రాలు ఇచ్చినప్పటికిని కేంద్ర ప్రభుత్వం వాటిని పట్టించుకోకుండా దళితులను ఈ బడ్జెట్లో చిన్న చూపు చూస్తుందని వారు అన్నారు. భూమి లేని నిరుపేదలకు భూమిని ఇచ్చి వారి భూమి సాగు కోసం కావలసిన బోర్లు కరెంటు సౌకర్యాలు కల్పించడం కోసం కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక ప్యాకేజీ కేటాయించి వారికి ఉపాధి కల్పించాలని వారు డిమాండ్ చేశారు . కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో దళితులకు వయోపరిమితో పాటు మెరిట్ సౌకర్యాన్ని కూడా తగ్గించి వారికి అర్హులుగా ప్రకటించాలని కోరుకుంటున్నాం అన్నారు. అలాగే విదేశీ విద్య కోసం ప్యాకేజీని పెంచి దళితుల్లో ఉన్న వికలాంగులకు దివ్యాంగులకు కేంద్ర ప్రభుత్వ రిజర్వేషన్లు పెంచాలని వారు డిమాండ్ చేశారు. దళిత సంఘాల నాయకులు పొట్టిపల్లి మొగులయ్య. మాట్లాడుతు దళితులలో ఉన్న ఒంటరి మహిళలకు కేంద్ర ప్రభుత్వం ప్రతినెల 10 వేల రూపాయలు పెన్షన్ రూపంలో ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద దళితులకు ఉచితంగా ఇండ్లు నిర్మించి ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. దేశంలో పలు రాష్ట్రాల్లో దళితుల మీద జరుగుతున్న జాడులను అరికట్టడం కోసం కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో నక్క సూర్య కుమార్. అరిటిక్యాల శంకరయ్య. పొట్టిగాళ్ల మోహన్ తదితరులు పాల్గొన్నారు

# ప్రచారంలో దూసుకెళ్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పులి మామిడి మమత రాజు

సదాశివ పేట్)

సదాశివపేట పట్టణంలోని 12 వవార్డులో భారీ జనసంద్రోహంతో గడప గడప తిరుగుతూ ప్రతి ఓటరును ఆకర్షిస్తూ కరపత్రాన్ని పంచుతూ 12 వ వార్డు అభ్యర్థి పులిమామిడి మమత రాజు దంపతులిద్దరూ కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు మీ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజారిటీ అందించగలరని ఓటరు మహాషయులను విజ్ఞప్తిచేశారు. ఇట్టి సందర్భంగా పులి మామిడి రాజు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన 6 గ్యారంటీలను ప్రజలకు అందజేస్తుందని అందువలనే ప్రజలందరూ కాంగ్రెస్ వెనకానే ఉన్నారని, బిఆర్ ఎస్ పార్టీ కనుమరుగై పోతుందని అన్నారు. సంగారెడ్డి మరియు సదాశివపేట రెండు మున్సిపాలిటీలను కాంగ్రెస్ కైవసం చేసుకోబోతుందని వారు మీడియా ముఖంగా తెలియపరిచారు. ఇట్టి కార్యక్రమంలో 12 వ వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో స్వచ్ఛందంగా పాల్గొన్నారు. అదేవిధంగా 12 వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వడ్ల బింబాధర్ చారీ, బక్కప్ప, ఫయాజ్, మొయిజ్, రియాజ్, షకీల్, సురేష్, పి. ఎం. ఆర్ యువసేన నాయకులు మాణిక్యం, పరమదాసు, సంగమేష్, అనిల్, అఖిల్, అంజి, రాము, సోమ శంకర్, ఖరీం, అభిమానులు, మహిళలు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

# ఆశీర్వదించి గెలిపిస్తే సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తా

## - మేనిఫెస్టో విడుదల చేసిన కాంగ్రెస్ అభ్యర్థి కోశికే రాజశేఖర్





జోగిపేట) జోగిపేట పట్టణంలోని రెండో వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి భారీ సంఖ్యలో కార్యకర్తలతో బుధవారం నేను గెలిపిస్తే అభివృద్ధి చేస్తానని మేనిఫెస్టోను విడుదల చేసి ప్రచారం ప్రారంభించడం జరిగింది. ఒక్కసారి అవకాశం ఇస్తే అభివృద్ధి చేసి పేద ప్రజల పక్షాన నిలబడి వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేసి అందరికి న్యాయం చేస్తానని అన్నారు.. పెద్ద మనస్సుతో నన్ను ఆశీర్వదించి గెలిపిస్తే వార్డు ప్రజల సమస్యలను శాశ్వతంగా పరిష్కరించి అందరికి అందుబాటులో ఉంటానని అన్నారు. మన వార్డు భవిష్యత్తు మన చేతుల్లో ఉందన్నారు. మున్సిపాలిటీ రెండో వార్డులో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి కోశికే రాజశేఖర్ మాజీ కౌన్సిలర్ పిట్ల లక్ష్మణ్ కాంగ్రెస్ కార్యకర్తలు భారీ ఎత్తున ప్రచారం చేయడం జరిగింది




# కీ.శే. గట్టు ప్రసాద్ బాబు గారికి నివాళులర్పించిన తెలుగుదేశం పార్టీ నాయకులు

ఉమ్మడి వరంగల్ జిల్లా ఫిబ్రవరి 4

స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కేంద్రంలో కీ.శే. గట్టు ప్రసాద్ బాబు గారి దశదిన కర్మ కార్యక్రమం బుధవారం నిర్వహించబడింది. ఈ సందర్భంగా ఉమ్మడి వరంగల్ జిల్లా తెలుగుదేశం పార్టీ నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. తెలుగుదేశం రాష్ట్ర పార్టీ మాజీ ఉపాధ్యక్షులు, వరంగల్ జిల్లా మాజీ కుడా చైర్మన్‌గా సేవలందించిన కీ.శే. గట్టు ప్రసాద్ బాబు గారి కుటుంబ సభ్యులు గట్టు స్వప్న, గట్టు రామ్ తిలక్, గట్టు సచిన్‌లను నాయకులు పరామర్శించి ధైర్యం చెప్పారు. నివాళులర్పించిన వారిలో వరంగల్ పార్లమెంట్ కన్వీనర్ అర్శనపల్లి విద్యాసాగర్ రావు, స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పుట్ట రజనీకాంత్, టీఎన్‌యూఎస్ రాష్ట్ర అధ్యక్షులు ముంజ వెంకట్రాజ్యం గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు మాదిరెడ్డి ధర్మారెడ్డి, మేకల రమేష్ యాదవ్, కాసర్ల ఏలియా, ఆరూరి రాజు, కలకోట రమేష్, దామోదర్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులతో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై కీ.శే. గట్టు ప్రసాద్ బాబు గారి సేవలను స్మరించుకున్నారు.



# వీళ్లు సచివాలయం ఉద్యోగులేనా?

## కొరవడిన పై అధికారుల పర్యవేక్షణ









అక్షర విజేత విశాఖ బ్యూరో ::జివిఎంసి టౌన్ ప్లానింగ్ ఉద్యోగులు ఉన్నట్టా లేనట్టా, సచివాలయం పరిధిలో పనిచేస్తున్న ప్లానింగ్ సెక్రటరీ లపై ఈ మధ్యకాలంలో పై అధికారుల పర్యవేక్షణ కొరవడింది,దీని పర్యవసానమె అనుమతులు లేని రేకుల షెడ్డు ల నిర్మాణం దర్జాగా కొనసాగుతోంది,క్షేత్రస్థాయిలో పరిశీలించి తమవల్ల కాకపోతే పై స్థాయి అధికారులకు తెలియపరిచి ఇటువంటి అక్రమ నిర్మాణాలు పై చర్యలు తీసుకోవాల్సింది పోయి నిర్మాణదారుడీకి బాహాటంగా గానె కొమ్ము కాస్తున్న వైనం తేట తెల్లం మవుతుంది,జోనల్ స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో తిరగక పోవటంవల్ల అలాగే సచివాలయం సిబ్బంది అయినటువంటి ప్లానింగ్ సెక్రటరీ లపై పర్యవేక్షణ లేకపోవడమె ఇటువంటి అనుమతులు లేని నిర్మాణాలు కోకొల్లలు గా నిర్మితమవుతున్నాయన్న విషయం బహిరంగ రహస్యమే,జివిఎంసి 88 వ వార్డు పరిదిలో గల సచివాలయాల సిబ్బంది అసలు ఉద్యోగం చేస్తున్నారా?లేదా అన్న సందేహం కలుగుతుంది, ఎందుకంటే నరవ,కోటనరవ,సత్తివాని పాలెం, గవరజగ్గయ్యపాలెం నుండి షీలా నగర్ పోవు రహదారిని ఆనుకుని అనుమతులు లేని రేకులు షెడ్లు,పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి,అయిన సంబంధిత ప్లానింగ్ సెక్రటరీ స్పందించిన పాపాన పోలేదు,కారణం ఏంటో వాల్ల పై అధికారులకె తెలియాల్సివుంది, బాధ్యతగా మెలగాల్సిన సిబ్బంది బాధ్యత లేకుండా వ్యవహరిస్తూ జివిఎంసి ఆదాయానికి పరోక్షంగా గండి కొడుతున్నారు,పై స్థాయి అధికారులు జోన్ మొత్తం పర్యవేక్షించలేక వార్డు స్థాయిలో మూడు నుండి నాలుగు సచివాలయాలను ఏర్పాటు చేసి సచివాలయ స్థాయిలో ప్లానింగ్ సెక్రటరీ లను నియమించారు,విల్ల భాధ్యత తమపరిదిలో అక్రమనిర్మాణాలను నియంత్రించడం, కాని అలాచేయకుండ అక్రమ నిర్మాణదారులకు కొమ్ము కాస్తూ జివిఎంసి ఆదాయానికి గండికొట్టె ప్రయత్నం చేస్తున్నారు, సచివాలయం ప్లానింగ్ సెక్రటరీ లు ఉన్నారా,ఉంటె ఉద్యోగం చేస్తున్నారా లేదా అని స్థానికులు అభిప్రాయపడుతున్నారు, ఇకనైనా జోనల్ స్థాయి అధికారులు జోనల్ కార్యాలయానికె పరిమితం కాకుండా వీల్లూ కూడా క్షేత్రస్థాయిలో తిరిగి పర్యవేక్షించినపుడె అక్రమనిర్మాణాలను అరికట్టె వీలుంటుంది, తద్వారా జివిఎంసికి ఆదాయం సమకూరుతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.



# ఆదోని నీ జిల్లాగా ప్రకటించని. సీఎం చంద్రబాబు నాయుడు గారి పర్యటనను అడ్డుకుంటాం ,

అక్షర విజేత ఎమ్మిగనూరు:
రాష్ట్రంలోనే రాయలసీమ జిల్లాలోని కర్నూలు జిల్లా పశ్చిమ ప్రాంతమైన ఆదోని జిల్లాగా ప్రకటించడంలో నిర్లక్ష్యం చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి ఈనెల 6 వ తేదీన ఎమ్మిగనూరు నియోజకవర్గంలోని కలుగొట్ల గ్రామంలో పట్టాదారు పుస్తకాలు పంపిణీ చేయడానికి వస్తున్న, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పర్యటనను అడ్డుకుంటామని ఆదోని జిల్లా సాధన, విద్యార్థి ,యువజన ,ప్రజాసంఘాల, జేఏసీ ఆధ్వర్యంలో పత్రిక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు కమల గణేష్, శేఖర్ నాయుడు, ఉదయ్ కుమార్, ఆఫ్రిద్ , సత్యనారాయణ రెడ్డి, కృష్ణ, రాజీవ్, ఇస్మాయిల్, రఘు,. మాట్లాడుతూ పశ్చిమ ప్రాంతం అయినా ఎమ్మిగనూరు, ఆదోని, మంత్రాలయం, పత్తికొండ ,ఆలూరు నియోజకవర్గాల అభివృద్ధి విద్యా ,వైద్యం త్రాగు ,సాగునీరు, పరిశ్రమలు, నిరుద్యోగ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా ఆదోని జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేయాలని ఐదు నియోజకవర్గాల ప్రజలు కోరుకున్న కూడా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదోని జిల్లాపై ఎటువంటి స్పందన లేకుండా నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తూ , అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పైగా అయినా కూడా పశ్చిమ ప్రాంతంలో ఎటువంటి అభివృద్ధి చేయలేకపోయినా కూడా ఈ ప్రాంతంలో ఎలా పర్యటిస్తారని మా ప్రాంత గడ్డపైన అడుగుపెట్టే హక్కు సీఎం నారా చంద్రబాబునాయుడు కి లేదని పశ్చిమ ప్రాంతంలో కరువు కాటకాలతో అనేక కుటుంబాలు వలసలు వెళుతూ తమ పిల్లల చదువులు మధ్యలో వదిలేసి తమ వెంటబెట్టుకొని వెళ్తున్నారని రాష్ట్ర ప్రభుత్వానికి ఎన్నిసార్లు విన్నవించుకున్నప్పటికీ మా ప్రాంత సమస్యలు మీ కంటికి ఎందుకు కనిపించవు అని వారు హెచ్చరించారు , ఆదోని జిల్లాగా ప్రకటించాకే ఎమ్మిగనూరు పర్యటనకు రావాలని లేకపోతే ఆదోని జిల్లా సాధన జేఏసీ ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనను అడ్డుకుంటామని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో బతకన్న, స్వామిదాసు, బాలరాజు, నీలకంఠప్ప, ప్రసాదు, అనిల్ తదితరులు పాల్గొన్నారు

# క్లెయిముల పరిష్కారం కోసం పోరాటం చేయాలి!

### భవననిర్మాణ కార్మిక నేతల పిలుపు!

తాడేపల్లిగూడెం, (అక్షర విజేత) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో:
భవన నిర్మాణ కార్మిక వెల్ఫేర్ బోర్డులో పెండింగులో ఉన్న క్లెయిముల పరిష్కారం కోసం పోరాటాన్ని ఉధృతం చేయాలని పలువురు భవన నిర్మాణ కార్మికనేతలు పిలుపు ఇచ్చారు. ఎఐటియుసి అనుబంధ ఏరియా తాపీ, వడ్రంగి, సెంటరింగ్ , రాడ్ బెండింగ్ వర్కర్స్ యూనియన్ సర్వసభ్య సమావేశం బుధవారం సిపాయిపేట లోని భవననిర్మాణ కార్మికసంఘం కార్యాలయంలో జరిగింది.
యూనియన్ అధ్యక్షుడు దువ్వా శ్రీను అధ్యక్షత వహించారు. ఎఐటియుసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి సోమసుందర్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు కావస్తున్నా ఇంతవరకూ కార్మిక సమస్యలు ప్రభుత్వ అజెండాలోకి రాకపోవడం అన్యాయమన్నారు. జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం మాదిరిగా ప్రస్తుత కూటమి ప్రభుత్వం కూడా కార్మికులను నిర్లక్ష్యం చేస్తున్నదని, అధికారుల తప్పుడు సలహాలు వింటే కూటమి ప్రభుత్వం కూడా కార్మిక ఆగ్రహానికి గురికాక తప్పదని సోమసుందర్ హెచ్చరించారు. భవన నిర్మాణ కార్మికుల వెల్ఫేర్ బోర్డు నిధులను ఇతర పథకాలకు మళ్లించేందుకు కూటమి ప్రభుత్వం ప్రయత్నిస్తే కార్మికులు ప్రతిఘటిస్తార న్నారు. భవన నిర్మాణ కార్మికుల వెల్ఫేర్ బోర్డు లలో గత ఐదేళ్లుగా పెండింగులో ఉన్న క్లెయిములను వెంటనే పరిష్కరించాలని కోరుతూ ఫిబ్రవరి 23 వ తేదీన విజయవాడలో జరపతలపెట్టిన భారీ ప్రదర్శనలో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు.
ఎఐటియుసి ఏరియా సమితి అధ్యక్షుడు ఓసూరి వీర్రాజు మాట్లాడుతూ ఫిబ్రవరి 12 న జాతీయ స్థాయిలో తలపెట్టిన సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని కోరారు. కార్మిక హక్కుల పరిరక్షణ కోసం ఎఐటియుసి చేస్తున్న పోరాటాల్లో భవన నిర్మాణ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.
సంఘం అధ్యక్షుడు దువ్వా శ్రీను మాట్లాడుతూ గత



రెండేళ్లుగా కార్మిక సమస్యల పరిష్కారం కోసం ఎన్నో ఉద్యమాలు సాగించామ న్నారు. కార్మికులు సభ్యత్వాలు చెల్లించడంతో పాటు యూనియన్ ఇచ్చిన అన్ని కార్యక్రమాల్లో పాల్గొనాలని కోరారు. కార్మికులు తమ కుటుంబ సభ్యుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రమాద బీమా పథకాల్లో చేరాలన్నారు. యూనియన్ సీనియర్ నాయకులు పాలూరి లక్ష్మణరావు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా కార్మిక హక్కుల కోసం , కార్మిక సంక్షేమం కోసం యూనియన్ పోరాడుతున్నదని సంఘాన్ని బలోపేతం చేసుకుంటే సమస్యలు పరిష్కారం కాగలవని అన్నారు.
యూనియన్ జిల్లా కార్యదర్శి పోలిరాతి ఆదినారాయణ మాట్లాడుతూ కార్మికులకు అనుకోని ఆపదలు జరిగిన సందర్భాల్లో సంఘం వారికి అండగా ఉంటున్నదన్నారు. కార్మికులకు కొన్ని సమస్యలు ఎదురయ్యాయని ఐక్యతతో పోరాడిన సందర్భాల్లో మంచి ఫలితాలు సాధించామని చెప్పారు. వెల్ఫేర్ బోర్డులో సభ్యుల నమోదుకు యూనియన్ నిత్యం అందుబాటులో ఉంటుందని అన్నారు. క్లెయిమ్ ల సమస్యపై పోరాటానికి



కార్మికులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. గత రెండేళ్లుగా యూనియన్ నిర్వహించిన కార్యకలాపాలపై కార్యదర్శి అత్తిలి బాబీ మాట్లాడారు. జమా ఖర్చుల వివరాలను కోశాధికారి కోడె సాయిబాలాజీ వివరించారు.
ఎఐటియుసి ఏరియా కార్యదర్శి మందలపర్తి హరీష్, యూనియన్ గౌరవాధ్యక్షులు బోడపాటి నాగేశ్వరరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పడాల శ్రీనివాస్, జిల్లా నాయకులు మెండెం జేమ్స్ మాట్లాడారు.
దాదాపు మూడువందల మంది కార్మికులు సమావేశానికి హాజరయ్యారు. అనంతరం జరిగిన ఎన్నికల్లోఅంకం భాస్కరరావు గౌరవాధ్యక్షునిగా, పడాల శ్రీనివాస్ అధ్యక్షునిగా, పంతం రామకృష్ణ కార్యదర్శిగా, కోడె సాయిబాలాజీ ఆర్గనైజింగ్ కార్యదర్శిగా, మాదు శ్రీనివాస్ కోశాధికారిగా మరో ముప్పై ఐదు మందితో నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికయ్యింది. కార్మికుల రోజువారీ కూలీ రేట్లను పెంచాలని సమావేశం నిర్ణయించింది. రేట్ల పెంపుదల మార్చి 2 వ తేదీ నుంచి అమలు లోకి వస్తుందని నూతన అధ్యక్షుడు పడాల శ్రీనివాస్ ప్రకటించారు.యూనియన్ సీనియర్ నాయకులు అడపా సుబ్బారావు, బోడపాటి కృష్ణ, రెడ్డి మురళీకృష్ణ, రౌతు శ్రీనివాసరావు, పులపా నాగేశ్వరరావు, పెరికె శివరామ కృష్ణ, కాకర్ల రాంబాబు, చల్లా శ్రీనివాస్, సనమండ్ర విజయ్, దూలం ఆనంద్, రెడ్డి శ్రీనివాస్, ఎ.నాగభూషణం పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్లో అంగన్వాడీలకు కేటాయింపులు పెంచాలి

### సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి. అంజిబాబు. జయరాజు. శ్వేత. టి.భీమేశ్వరి

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో అంగన్వాడీలకు కేటాయించిన నిధుల పట్ల సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి. ఎండి. అంజిబాబు అసహనం వ్యక్తం చేశారు. బడ్జెట్లో నిధులను పెంచాలని ఆయన డిమాండ్ చేశారు బడ్జెట్లో నిధులు కేటాయించాలని కోరుతూ సిఐటియు నాయకులు అంగనవాడి కార్యకర్తలతో కలిసి సీనియర్ అసిస్టెంట్ భాగ్యలక్ష్మి కి వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీలకు కేటాయించిన నిధులు ఏమాత్రం సరిపోవని అన్నారు గత బడ్జెట్లో కేటాయింపులు కంటే తక్కువగా కేటాయించడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు కేంద్ర ప్రభుత్వం వేతనాలు పెంచడం లేదని వేతనాలు పెరగాలంటే బడ్జెట్లో నిధులు



కేటాయింపులు పెంచాలని కోరారు ప్రస్తుతం అంగన్వాడీలకు ఇస్తున్న వేతనంలో కేంద్ర ప్రభుత్వం కేవలం 2700 మాత్రమే ఇస్తుందని అన్నారు ఆయాలకు 1300 మాత్రమే ఇస్తుందని తెలియజేశారు వేతనాలు పెరగాలంటే బడ్జెట్లో కేటాయింపులు పెరగడం వల్ల మాత్రమే సాధ్యమవుతుందని తెలియజేశారు చిన్నపిల్లలకు మరియు బాలింతలకు గర్భవతులకు పౌష్టికాహారం అందించడానికి అవసరమైన బడ్జెట్ను కూడా పెంచలేదని ఆవేదన వ్యక్తం చేశారు బడ్జెట్ ను సవరించి కేటాయింపులను పెంచి బడ్జెట్లను ఆమోదించాలని కోరారు ఐసిడిఎస్ పట్ల కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుకు నిరసనగా ఫిబ్రవరి 12వ తేదీన జరుగు సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు జయరాజు సిఐటియు నాయకులు ప్రాణేష్ అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ నాయకులు విశాలాక్షి భీమేశ్వరి కళ్యాణి నిర్మల ప్రమీల శ్వేతా స్వప్న ఇందిరా తదితరులు పాల్గొన్నారు

# యలమంచిలి భూములపై కన్నేసిన రాబందులు

అక్షరవిజేత, శ్రీశైలం ప్రాజెక్ట్ : నంద్యాల జిల్లా శ్రీశైలం మండలం
గ్రామంలో యలమంచిలి రవికుమార్ భూములు, ఇళ్లకు సంబంధించిన సంపూర్ణ హక్కులు తనవే. గత 30 ఏళ్ల సేవల గుర్తింపుగా రవికుమార్ బ్రతికే ఉన్న సమయంలోనే అన్ని ప్రాపర్టీలను తన పేరపై వ్రాసి ఇచ్చారు. గుండె శస్త్రచికిత్స కోసం హైదరాబాద్ వెళ్లిన సమయంలో, రామాలయం రోడ్లోని ఇంటిని వెంకటరమణ, రావి శ్రీధర్, వీర్ల కన్నయ్య తదితరులు తాళాలు పగలగొట్టి ఆక్రమించుకుని సామాన్లు దొంగతనం చేయడమే కాకుండా గోశాలలోని గోవులను కూడా అమ్ముకున్నారు. తనపై తప్పుడు కేసులు పెట్టి, సుండిపెంటకు వస్తే చంపేస్తామని బెదిరింపులు చేస్తున్నారు. ఇటీవల రవికుమార్ భార్య కూడా మరణించినప్పటికీ, దొంగ పత్రాలు సృష్టించి ప్రాపర్టీలు అమ్ముతామని బేరాలుపెడుతున్నారు. కావునా వారిపై
చర్యలు తీసుకోవాలని శివకుమార్ మంగళగిరిలోని టిడిపి ప్రధాన కార్యాలయంలో దేవినేని ఉమకి లెటర్ ఇచ్చి విజ్ఞప్తి చేశారు.



# తప్పుడు ప్రచారంపై వైసీపీ ఆగ్రహం

### తాడేపల్లిగూడెంలో బైక్ ర్యాలీ, పోలీసులకు ఫిర్యాదు

తాడేపల్లిగూడెం,( అక్షర విజేత) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో:నెయ్యి కల్తీ అంశంపై సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తాడేపల్లిగూడెంలో బైక్ ర్యాలీ నిర్వహించాయి. నియోజకవర్గ వైసీపీ ఇంచార్జి వడ్డి రఘురామ్ నాయుడు ఆధ్వర్యంలో ఈ ర్యాలీ జరిగింది.ర్యాలీ అనంతరం పార్టీ శ్రేణులు పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. సిట్ చార్జ్‌షీట్‌కు విరుద్ధంగా తప్పుడు ఆరోపణలు, అపవాదులు కలిగిన పోస్టర్లు ఏర్పాటు చేస్తూ, సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు పోలీసులను కోరారు.ఈ సందర్భంగా వడ్డి రఘురామ్ నాయుడు మాట్లాడుతూ, తిరుపతి లడ్డూలో కల్తీ ఉందని ఎవరూ నిర్ధారించకుండానే కొందరు కూటమి నేతలు శాంతిభద్రతలకు విఘాతం కలిగేలా ప్రవర్తిస్తున్నారని ఆరోపించారు. ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం, దాడులకు పాల్పడడం దారుణమన్నారు.ప్రపంచ వ్యాప్తంగా ఉన్న శ్రీ వెంకటేశ్వరస్వామి భక్తుల మనోభావాలు దెబ్బతినే విధంగా వ్యవహరించడం అమానుషమని పేర్కొన్నారు. “వెజిటబుల్ ఆయిల్ కలిస్తే దానిని పంది కొవ్వు అని ప్రచారం చేయడం ఎంత వరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. ప్రభుత్వం




ఏర్పాటు చేసిన సిట్ ఇచ్చిన నివేదికను కూడా నమ్మకుండా రాజకీయ లాభాల కోసం తప్పుడు ప్రచారం చేయడం తగదని హితవు పలికారు. గతంలో జగన్‌మోహన్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారు ఎప్పుడైనా క్షమాపణ కోరారా అని ప్రశ్నించారు.తప్పుడు ప్రచారం చేస్తున్న వారిపై పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని వైసీపీ శ్రేణులు డిమాండ్ చేశాయి.

# శివరాత్రి ఉత్సవాల్లో విద్యుత్ ప్రభలే ప్రధానాకర్షణ : ప్రత్తిపాటి

**- కోటప్పకొండ దిగువన 'రియల్' వెంచర్లు ఉంటే విద్యుత్ ప్రభలు నిలపడానికి వీలుకాదు : ప్రత్తిపాటి.**

**- ప్లాట్లు వేసిన వారితో మాట్లాడి. తొలగించేలా చూడండి : ప్రత్తిపాటి**

**- కోటప్ప కొండ క్షేత్ర అభివృద్ధి, శివరాత్రి ఉత్సవాలకు అవసరమైన నిధులు కేటాయించాలని మంత్రి ఆనంను కోరుతున్నా : ప్రత్తిపాటి.**

**- కోటప్పకొండ తిరునాళ్ల నిర్వహణ ఏర్పాట్లపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో మంత్రులు ఆనం, గొట్టిపాటి, చీఫ్ విప్ జీవీతో కలిసి పాల్గొన్న మాజీమంత్రి.**

కోటప్పకొండ అక్షర విజేత

కోటప్పకొండ తిరునాళ్లకు విద్యుత్ ప్రభలే ప్రధానాకర్షణ అని, అవి లేని శివరాత్రి ఉత్సవాలను ఊహించుకోవడమే కష్టంగా ఉంటుందని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. బుధవారం కోటప్పకొండ శివరాత్రి ఉత్సవాల నిర్వహణ ఏర్పాట్లపై కొండపైన రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, పల్నాడు జిల్లా ఇన్ ఛార్జ్ మంత్రి గొట్టిపాటి రవికుమార్, చీఫ్ విప్ జీవీ. ఆంజనేయులు, నరసరావుపేట, మాచర్ల ఎమ్మెల్యేలు చదలవాడ అరవిందబాబు, జూలకంటి బ్రహ్మారెడ్డిల సమక్షంలో, జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా అధ్యక్షతన జరిగిన విస్తృతస్థాయి సమావేశంలో మాజీమంత్రి ప్రత్తిపాటి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన కోటప్పకొండ ఉత్సవాల ఏర్పాట్లు, భక్తులకు కల్పించాల్సిన సౌకర్యాలు, ఆలయ అభివృద్ధి, రోడ్ల నిర్మాణం.. విస్తరణపై మంత్రులు, అధికారులకు ప్రత్తిపాటి విస్పష్టంగా అభిప్రాయాలు తెలియచేశారు. కొండదిగువన విద్యుత్ ప్రభలు నిలిపేందుకు ఇబ్బంది లేకుండా చూడాలని, రియల్ ఎస్టేట్ వెంచర్ల పేరుతో పొలాలను చదునుచేసి వేసిన ప్లాట్లపై అధికారులు దృష్టి పెట్టాలని ప్రత్తిపాటి సూచించారు. ప్లాట్లు ఉంటే.. విద్యుత్ ప్రభలు నిలపడానికి, వాటిని చూడటానికి భారీగా తరలివచ్చే ప్రజలకు ఇబ్బంది కలుగుతుందన్నారు. ప్లాట్లు వేసిన వారితో మాట్లాడి, ప్రభలకు ఇబ్బంది లేకుండా అధికారులు వాటి తొలగింపుపై దృష్టి పెట్టాలన్నారు. చీకట్లో పాతుడు రాళ్లు, కర్రలు తగిలి భక్తులు



ప్రమాదానికి గురయ్యే అవకాశముందన్నారు.

కోటప్పకొండ ఉత్సవాల నిర్వహణకు అవసరమైన నిధులు కేటాయించాల్సిందే.

నరసరావుపేట శాసనసభ్యులు అరవిందబాబుకి, తనకు మంచి సన్నిహిత సంబంధాలున్నా యని మా మైత్రిని ఎవరూ తప్పుగా భావించాల్సిన పనిలేదని ప్రత్తిపాటి తెలిపారు. కోటప్పకొండ ప్రముఖ ఆధ్యాత్మిక శైవక్షేత్రమని, రాష్ట్రవ్యాప్తంగా పేరున్న గొప్ప దేవాలయమని, ఆలయ అభివృద్ధికి శివరాత్రి ఉత్సవాల నిర్వహణకు అవసరమైన నిధులు కేటాయించాల్సిందేనని ప్రత్తిపాటి, మంత్రి ఆనంను కోరారు. కొండవీడు కోట పర్యాటక ప్రదేశమని, దానితో కోటప్పకొండకు పొంతన లేదన్నారు. కోటప్పకొండకు వచ్చే విద్యుత్ ప్రభల్లో 80శాతం చిలకలూరిపేట నియోజకవర్గం నుంచే వస్తాయని ప్రత్తిపాటి చెప్పారు. 7, 8 తేదీల్లో కొండవీడు ఉత్సవాలను ఘనంగా నిర్వహించున్నామని, అందుకు అవసరమైన ఏర్పాట్లలో అధికార యంత్రాంగం ఇప్పటికే తలమునకలైందన్నారు.

దొంగలపై నిఘా పెట్టండి..

కోటప్పకొండ తిరునాళ్లకు వచ్చే భక్తులకు ఎలాంటి



ఇబ్బంది లేకుండా రెవెన్యూ, పోలీస్ తదితర విభాగాల యంత్రాంగం సమన్వయంతో ఏర్పాట్లు చేయాలని ప్రత్తిపాటి సూచించారు. శివరాత్రి రోజున బయటి రాష్ట్రాల నుంచి దొంగలు ఎక్కువగా వస్తున్నారని, భక్తుల జేబులు కొట్టేసి, మహిళల బంగారు నగలు కాజేసి రాత్రికి రాత్రే ఉడాయిస్తున్నారని, వారిని గుర్తించడంలో పోలీస్ వారు ప్రత్యేక నిఘా పెట్టాలని ప్రత్తిపాటి జిల్లా ఎస్పీ కృష్ణారావుకు సూచించారు.

ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ కృష్ణారావు, గ్రంథాల చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, దర్శి నియోజకవర్గం ఇంచార్జి గొట్టిపాటి లక్ష్మీ, రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ రామచంద్ర మోహన్, జి.డి.సి.సి. బ్యాంక్ చైర్మన్ మక్కెన మల్లిఖార్జున రావు, నియోజకవర్గ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, కోటప్పకొండ దేవస్థాన చైర్మన్, ఈవో, ఆర్డీవో మధులత , వివిధ శాఖల అధికారులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## మంత్రాలయం నియోజకవర్గంలో జనసేన పార్టీ బలోపేతానికి కృషి చేస్తాం

### -మంత్రాలయం జనసేన పార్టీ ఇంచార్జ్ వాల్మీకి లక్ష్మన్న

అక్షర విజేత మంత్రాలయం: జనసేన పార్టీ కార్యకర్తల సమావేశాలు

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు శ్రీ కే పవన్ కళ్యాణ్. ఆశయాలను ప్రజల్లోనికి తీసుకు వెళ్తాం.

మంత్రాలయం జనసేన పార్టీ ఇన్చార్జి వాల్మీకి బి లక్ష్మన్న. కర్నూలు జిల్లా మంత్రాలయం నియోజకవర్గం పెద్దకడబూరు మండలం పెద్దకడబూరు గ్రామంలో పెద్దకడబూరు మండలం జనసేన పార్టీ ముఖ్య నాయకుల సమా వేషం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మంత్రాలయం నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్చార్జి వాల్మీకి బి లక్ష్మన్న హాజరైనారు.

పెద్దకడబూరు మండలం జనసేన పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో మంత్రాలయం నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్చార్జి వాల్మీకి బి లక్ష్మన్న మాట్లాడుతూ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి వర్యులు శ్రీ కె పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తూ, శ్రీ కె పవన్ కళ్యాణ్ ఆశయాలను, జనసేన పార్టీ సిద్ధాంతాలను, గ్రామ, గ్రామాన ప్రజల్లోకి తీసుకువెళ్లాలని జనసేన పార్టీని బలోపేతం చేయాలని వాల్మీకి బి లక్ష్మన్న పిలుపునిచ్చారు.

రాబోవు స్థానిక సంస్థలు ఎన్నికలలో జనసేన పార్టీ తరఫున పోటీ చేయడానికి జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని వాల్మీకి బి లక్ష్మన్న పిలుపునిచ్చారు.

రాష్ట్ర ఉపముఖ్యమంత్రి వర్యులు శ్రీ కే పవన్ కళ్యాణ్ కృషితోనే రాష్ట్రంలోనూ కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరిగిందని, ఎన్డీఏ కూటమి ఏర్పడడానికి కే పవన్ కళ్యాణ్ కీలక పాత్ర పోషించారని వాల్మీకి బి లక్ష్మన్న తెలిపారు. రాష్ట్రంలోనూ కేంద్రంలోనూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఉంది కనుక రుణాంధ్రప్రదేశ్ నుంచి స్వర్ణాంధ్రప్రదేశ్ దిశగా అభివృద్ధి దిశలో పరుగులు పెడుతుందని వాల్మీకి బి లక్ష్మణ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో జనసేన పార్టీ పెద్దకడబూరు మండల అధ్యక్షులు జి బజారి, సింగిల్ విండో డైరెక్టర్ ఎస్ హనుమేష్,

జనసేన పార్టీ పెద్దకడబూర్ మండల ఉపాధ్యక్షులు రెడ్డి అలీ భాష, చెన్నారెడ్డి, సయ్యద్, గౌస్, ప్రభుదాస్, తా ఎన్న, జయపాల్, సుందరం, ఆంజనేయ, ఈరన్న, ఆనంద్, పవన్, వీరేష్, మహాదేవప్ప, సూరి,నరసింహులు, బొజ్జప్ప,మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అరాచకం.. విధ్వంసంతో రాష్ట్రాభివృద్ధిని అడ్డుకోవాలన్నదే జగన్ వ్యూహం : ప్రత్తిపాటి

**-దానిలో భాగంగానే జగన్ తన పార్టీ శ్రేణుల్ని రెచ్చగొట్టే మాటలు, చర్యల దిశగా ప్రోత్సహిస్తున్నారు.**

**-జగన్ ఎన్ని ఆటంకాలు సృష్టించినా.. ముఖ్యమంత్రి చంద్రబాబు తాను చేపట్టిన అభివృద్ధి యజ్ఞాన్ని ఆపరు.**

**- రాష్ట్ర యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పించాలన్న మంత్రి లోకేశ్ సంకల్పాన్ని జగన్ కుట్రలు నీరుగార్చలేవు.**

**- ఆర్టీసీ డిపో ప్రాంగణంలో రూ.50 లక్షలతో చేపట్టే అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మాజీమంత్రి ప్రత్తిపాటి.**

చిలకలూరిపేట అక్షర విజేత

అరాచకం, విధ్వసంతో రాష్ట్రాన్ని రావణ కాష్టంలా మార్చి, అంతిమంగా అభివృద్ధికి దూరం చేయాలన్న వ్యూహంలో భాగంగానే జగన్ తన పార్టీ శ్రేణుల్ని రెచ్చగొట్టే చర్యలు, ప్రసంగాల దిశగా ప్రోత్సహిస్తున్నాడని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. బుధవారం ఆయన స్థానిక ఆర్టీసీ డిపో ప్రాంగణంలో రూ. 50లక్షలతో చేపట్టే పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఆర్టీసీ సిబ్బంది, ప్రజల్ని ఉద్దేశించి ప్రసంగించారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు.

అరాచకం.. విధ్వసంతో రాష్ట్రాభివృద్ధిని అడ్డుకోవాలన్నదే జగన్ వ్యూహం..

ముఖ్యమంత్రి చంద్రబాబు పట్టుదలతో తలపెట్టిన రాష్ట్ర అభివృద్ధి యజ్ఞాన్ని అడ్డుకొని, రాష్ట్రంలో విధ్వంసం, అరాచకం సృష్టించాలన్నదే జగన్ వ్యూహమని, పెట్టుబడులు రాకుండా అడ్డుకోవాలన్న కుట్రలో భాగంగానే మాజీముఖ్యమంత్రి తన పార్టీ శ్రేణుల్ని విద్వేషపూరిత ప్రసంగాలు, మాటల దిశగా రెచ్చగొడుతున్నాడని మాజీమంత్రి వివరించారు.

సుదీర్ఘ రాజకీయ అనుభవమున్న నాయకుడు, 4వసారి ముఖ్యమంత్రి ఉన్న చంద్రబాబును ఉద్దేశించి వాడకూడని భాష వాడేలా తన పార్టీ నాయకుల్ని రెచ్చగొట్టి, వారిద్వారా అశాంతి, అలజడులు రేపితే పెట్టుబడిదారులు రాష్ట్రం వైపు చూడరన్నదే జగన్ కుట్ర అని ప్రత్తిపాటి తెలిపారు. రాష్ట్రం అభివృద్ధి చెంది, ప్రజలు సుఖసంతోషాలతో ఉంటే కూటమిప్రభుత్వానికి, ముఖ్యమంత్రి చంద్రబాబుకు మంచిపేరు వస్తుందని, దాంతో ప్రజలు తనను నమ్మరని, తన దుర్మార్గ రాజకీయాలు సాగవన్న దురాలోచన, దురుద్దేశంతోనే జగన్ రాష్ట్ర విధ్వంసమే లక్ష్యంగా వ్యవహరిస్తున్నాడని ప్రత్తిపాటి అసహనం వ్యక్తం చేశారు. ప్రధాని మోదీ ప్రోత్సాహం... ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సహకారంతో ముఖ్యమంత్రి చంద్రబాబు తన విశ్వసనీయత, విజన్ తో తాను అనుకున్న విధంగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేసి చూపిస్తాడని ప్రత్తిపాటి స్పష్టం చేశారు. జగన్ ఎన్ని ఆటంకాలు, అడ్డంకులు సృష్టించినా చంద్రబాబు లక్ష్యాన్ని, యువతకు 20 లక్షల ఉద్యోగాలు ఇవ్వాలన్న మంత్రి లోకేశ్ సంకల్పాన్ని నీరుగార్చలేడని ప్రత్తిపాటి తేల్చిచెప్పారు.

**ఆర్టీసీ డిపో ప్రాంగణంలో చేపట్టిన అభివృద్ధి పనులు ఏప్రియల్ నాటికి పూర్తి కావాలి**

పట్టణంలోని ప్రధాన బస్టాండ్ లోని సమస్యల్ని ఆర్టీసీ పూర్వ ఎండీ ద్వారకా తిరుమలరావు దృష్టికి తీసుకెళ్లిన వెంటనే రూ. 50 లక్షల నిధులు మంజూరు చేయించారని ప్రత్తిపాటి చెప్పారు. కోరిన వెంటనే నిదులు మంజూరు చేసిన ద్వారకా తిరుమలరావు మంచితనాన్ని ప్రయాణికులు, ఆర్టీసీ సిబ్బంది గుర్తించాలన్నారు. వర్షం వస్తే నీరు నిలిచి ఆర్టీసీ డిపో చెరువును తలపిస్తోందని, లోతట్టు ప్రాంతమైనందున వర్షపు, బురదనీటితో ప్రయాణికులు, ఆర్టీసి సిబ్బంది తీవ్ర అవస్థలు పడుతున్నారని, ఈ సమస్యను పరిష్కరించడానికే నేడు సిమెంట్ రోడ్లు, డ్రైన్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశామని ప్రత్తిపాటి పేర్కొన్నారు. ప్రస్తుతం రూ. 50లక్షలతో చేపట్టే అభివృద్ధి పనులు కాకుండా, ఇంకా అదనంగా చేయాల్సినవి ఉన్నాయని, వాటిని కూడా త్వరలోనే కార్యరూపం దాల్చేలా చూస్తామని ప్రత్తిపాటి తెలిపారు. ఇప్పుడు ప్రారంభించిన పనులు ఏప్రియల్ నాటికి పూర్తి చేయాలని అధికారుల్ని



ఆదేశించినట్టు ఆయన చెప్పారు. మంచి ప్రభుత్వముంటేనే ఆర్టీసీ సంస్థకు, ఉద్యోగులకు మంచి భవిష్యత్ ఉంటుందని, స్థానిక ఆర్టీసీ డిపో ఆదాయం పెంపుపై అధికారులు, ఉద్యోగులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, ఖాళీగా ఉన్న స్థలాలపై ఆదాయం వచ్చేలా ప్రణాళికలు రూపొందించాలని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సూచించారు. ఆర్టీసీ యూనియన్లు ఎన్ని ఉన్నా.. సంస్థ బలోపతం.. మనుగడే అందరి ప్రధాన లక్ష్యం కావాలన్నారు. రాజకీయాలతో పనిలేకుండా సంస్థ పరిరక్షణ, ప్రయాణికుల భద్రత సంతోషమే లక్ష్యంగా అందరూ స్నేహపూర్వకంగా మెలగాలని ప్రత్తిపాటి సూచించారు.

కార్యక్రమంలో జోనల్ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్, టీడీపీ నాయకులు నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, ఆర్టీసీ ఈడి నాగేంద్ర ప్రసాద్, ఆర్ఎం అజిత్ కుమారి, ఆర్టీసీ డీఎం యద్దనపూడి వేణు, బీజేపీ నాయకులు పోట్రూ పూర్ణ చంద్రరావు, ఆర్టీసీ నాయకులు కంచర్ల శ్రీనివాసరావు, వరప్రసాద్, పావులూరి వెంకటేశ్వరరావు , కూటమి నాయకులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





## పంట కాలువలను అభివృద్ధి చేస్తాం-ఎమ్మెల్యే బొలిశెట్టి




తాడేపల్లిగూడెం,( అక్షర విజేత) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో:(పెంటపాడు):

తాడేపల్లిగూడెం నియోజకవర్గం పెంటపాడు మండలంలో పంట కాలువలు,మురుగు బోదెలను ప్రత్యేక కార్యక్రమం ద్వారా అభివృద్ధి చేస్తామని శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ తెలిపారు. మండలంలోని కోరుమిల్లిలో బుధవారం మనకోసం మన ఎమ్మెల్యే కార్యక్రమంలో పాల్గొని బసవతారకం ఉచిత క్యాన్సర్ చికిత్స శిబిరాన్ని సందర్శించారు. అనంతరం మీ భూమి మనభూమి కార్యక్రమంలోను, ప్రజాసమస్యల పరిష్కార వేదిక లోను పాల్గొన్నారు. పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పంట కాలువల అభివృద్ధికి సహకరించాలన్నారు ఆక్రమణలను తొలగించి సాగునీరు అందించేందుకు, మురుగునీరు ప్రవహించేందుకు పార్టీలకతీతంగా అందరూ కలిసి రావాలని కోరారు. కోరుమిల్లిలో 14 సమస్యలను తన దృష్టికి తీసుకువచ్చా రని, వాటిని ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తామని చెప్పారు. గ్రామంలో సిసి డ్రైను మంజూరు చేసామని పనులు ప్రారంభమవుతాయన్నారు. మైక్రో ఫిల్టర్ మంజూరు చేసి పుంత రోడ్డు నిర్మిస్తామని తెలియజేశారు. గత ప్రభుత్వం రైతులను అనేక ఇబ్బందులకు గురి చేసిందని విమర్శించారు. సకాలంలో ఎరువులు లేక, పండిన పంటకు అమ్ముకునే అవకాశం లేక ఇబ్బందులు పడ్డారని ప్రస్తుతం ఆ ఇబ్బందులను తొలగించామ న్నారు. గ్రామంలో కొందరు వైసిపి వ్యక్తులు గ్రామ పెద్దలకు,అభివృద్ధికి సహకరించకుండా అడ్డగోలుగా ప్రవర్తించటం తగదని హితవు పలికారు. కార్యక్రమంలో కోరుమిల్లి సర్పంచ్ భాస్కరరావు, పెంటపాడు మండలం అధ్యక్షుడు పుల్ల బాబి, పెంటపాడు భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు ప్రసాద్, పెంటపాడు తెలుగుదేశం మండల అధ్యక్షులు కిలపర్తి వెంకటరావు, నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ ఈతకోట తాతాజీ మండల ఎంపీపీ కట్టుబోయిన వెంకటలక్ష్మి, పెంటపాడు మండల అధికారులు,కూటమి నాయకులు పాల్గొన్నారు

## ఘనంగా వాసవి క్లబ్ ప్రమాణస్వీకారం

తాడేపల్లిగూడెం, (అక్షర విజేత) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో: తాడేపల్లిగూడెం ఏలూరు రోడ్ లో వేంచేసి ఉన్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి పంచాయతన క్షేత్రమునందు తాడేపల్లిగూదానికి చెందిన వాసవి క్లబ్, వనిత క్లబ్బు మరియు మాధవరం గ్రామానికి చెందిన నూతన కార్యవర్గ సభ్యుల ప్రమాణస్వీకారం మహోత్సవం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఇంటర్నేషనల్ ఉపాధ్యక్షుడు మడిపల్లి భాస్కరం, వైస్ గవర్నర్లు సన్నిధి సూర్యనారాయణమూర్తి కనకర్ల విజయ రామకృష్ణ క్యాబినెట్ కార్యదర్శి కేదారిశెట్టి



నెహ్రూ లు ఈ ప్రమాణ స్వీకారం మహోత్సవాన్ని నిర్వహించారు. వాసవి క్లబ్ అధ్యక్షులుగా ఆలపాటి కృష్ణకుమార్, కార్యదర్శిగా శ్రీధర్ గుప్తా, కోశాధికారిగా కొలవర్తి సాయి ప్రశాంత్, వనిత క్లబ్ అధ్యక్షులుగా కారుమూరి సునీత, కార్యదర్శిగా ప్రభా, కోశాధికారిగా బోగవల్లి శ్యామల, మాధవరం క్లబ్ అధ్యక్షులుగా కామిశెట్టి సూర్యనారాయణమూర్తి, సెక్రెటరీ కోశాధికారులను ఎం ఓ సి నున్న సుందర్ రావు, మండా బ్రహ్మాజీ వ్యవహరించగా ప్రమాణ స్వీకారం మహోత్సవం ఘనంగా జరిగింది. సుమారు 500 మంది ఆర్యవైశ్య ప్రముఖులు వాసవి క్లబ్ సభ్యులు డైరెక్టర్లు పాల్గొన్న ఈ కార్యక్రమం ఆద్యంతో వాసవియాన్ల తరతల ధ్రుల మధ్య ఘనంగా నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన విందును స్వీకరించారు. ఈ కార్యక్రమంలో రీజనల్ చైర్మన్ చీమకుర్తి శ్రీనివాసరావు, రీజనల్ కార్యదర్శి రామకృష్ణ జోన్ చైర్మన్లు పసుమర్తి అనిల్ పొనగంటి స్వర్ణకాంతి ఆలపాటి అచ్యుత లక్ష్మి పాల్గొన్నారు.



## వైసీపీ నేతల దౌర్జన్య వ్యాఖ్యలకు గట్టిగా హెచ్చరించిన చిలకలూరిపేట నియోజకవర్గ తెలుగుదేశం మహిళలు

చిలకలూరిపేట అక్షర విజేత చిలకలూరిపేట నియోజకవర్గంలో వైసీపీ నేతలు ఇటీవల చేస్తున్న అనుచిత, అహంకారపూరిత వ్యాఖ్యలను తెలుగుదేశం పార్టీ వీర మహిళలు తీవ్రంగా ఖండించారు. ముఖ్యంగా అంబటి రాంబాబు ఘటనకు సంబంధించిన పరిణామాలు, అలాగే విడదల రజినీ మాజీ మంత్రి, శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ని ఏకవచనంతో సంబోధించడం వారి సంస్కారహీనతకు నిదర్శనమని మహిళలు మండిపడ్డారు.

ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ --"ముందుగా వైసీపీ నేతలు తమ అసమర్ధ పాలనను, అవినీతి పాలనను గుర్తు చేసుకోవాలి. ప్రజలు ఎందుకు ఛీ కొట్టారో, ఎందుకు అధికారాన్ని త్రోసిపుచ్చారో ఆత్మపరిశీలన చేసుకోవాలి. చిలకలూరిపేట ప్రజలు మీను బహిరంగంగా తిరస్కరించి నియోజకవర్గం నుంచి బదిలీ చేశారన్న సంగతి మర్చిపోవద్దు" అని హెచ్చరించారు. నియోజకవర్గం నుంచి ప్రజల ఆగ్రహంతో బయటకు పంపబడిన నాయకులు మళ్లీ ఇక్కడ పోటీ చేస్తే ప్రజలు ఎలా గుణపాఠం చెబుతారో వారికి బాగా తెలుసునని అన్నారు. ప్రజల చేతిలో ఓడిపోయిన వారు, ప్రజాభిమానం పొందిన మా నాయకుడు పుల్లారావు స్థాయిలో మాట్లాడే అర్హతే లేదని స్పష్టం చేశారు.పుల్లారావు చిలకలూరిపేట అభివృద్ధికి అంకితభావంతో పని చేసి ప్రజల గుండెల్లో స్థానం సంపాదించుకున్నారని, అలాంటి నాయకుడిని తక్కువ చేసి మాట్లాడడం వైసీపీ నేతల నీచ రాజకీయానికి పరాకాష్ట అని మహిళలు ఆరోపించారు.

ఇకపై మా నాయకులపై, పార్టీపై అసభ్య పదజాలంతో దాడులు చేస్తే ఊరుకోబోమని, అవసరమైతే రోడ్డెక్కి పోరాడతామని, ప్రజల మద్దతుతో గట్టిగా సమాధానం ఇస్తామని తెలుగుదేశం పార్టీ మహిళలు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మహిళా నేతలు మిరియాల రత్నకుమారి, జరీనా సుల్తానా, అమరా రమాదేవి, అద్దంకి అనిత బాయి, కూనల ప్రేమీలా, యాదాల సుజాత, పోపూరి లక్ష్మి,పాములపాటి శివకుమారి, కొత్త కుమారి, జంగా సుజాత,కంచర్ల కరుణ,రాయని హరిత, కనమర్లపుడి లక్ష్మి తిరుమల, అనంత వీరకుమారి, చెన్నంశెట్టి పద్మ,అరేకట్ల త్రివేణి,నల్లమోతు ఉదయలక్ష్మి,ఫాతిమా, తెప్పలి కాసులమ్మ,వనిత బాయి,సుభాషిణి, కనికరం, తులసమ్మ, అఖిల బాయి, బిబి జాన్, దుర్గ బాయి తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్లు, డ్రైనేజ్ ల నిర్మాణానికి శంకుస్థాపన



కట్టుబడివారిపాలెంఅక్షర విజేత
చిలకలూరిపేట మండలం కట్టుబడివారిపాలెంలో రూ. 14లక్షలతో నిర్మించనున్న సిమెంట్ రోడ్లు, డ్రైనేజ్ ల నిర్మాణానికి మాజీమంత్రి ప్రత్తిపాటి శంకుస్థాపన చేశారు. బుధవారం గ్రామస్తులతో కలిసి కొత్తగా రోడ్లు వేసే బజార్లు పరిశీలించిన ప్రత్తిపాటి.. వర్షపునీరు..ఇళ్లలో నుంచి వచ్చే మురుగునీరు సాఫీగా వెళ్లిపోయేలా, నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా రోడ్లు వేయించాలని ప్రత్తిపాటి గ్రామ నాయకులు, పంచాయతీ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరి సదాశివరావు, షేక్ కరీముల్లా, జవ్వాజి మదన్, తుబాటి శ్రీహరి, అధికారులు, కట్టుబడివారిపాలెం గ్రామ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు..

## బుట్టాయగూడెం ఎం పి పి గా తెల్లం రమణ.

**-పార్టీకి విధేయతగా ఉన్నవారికే పెద్దపీట.-వై ఎస్ ఆర్ పార్టీకి ఆది నుంచి అండగా ఉన్న కుటుంబం.**

బుట్టాయగూడెం. అక్షర విజేత.
ఏలూరు జిల్లా బుట్టాయగూడెం ఎం పి పి గా తెల్లం రమణ ఎన్నికైనారు.ఇటీవల అవిశ్వాస తీర్మానం ద్వారా ఎం పి పి ఉన్న కారం శాంతిని తొగించిన విషయం అందరికీ తెలిసిందే.మండలం లోని అందరి ఎం పి టి సి ల మద్దతుతో నూతనంగా తెల్లం రమణను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఎం పి పి తెల్లం రమణ మాట్లాడుతూ తనకు ఈ అవకాశాన్ని కల్పించిన మాజీ శాసన సభ్యులు తెల్లం బాలరాజు కు కృతజ్ఞతలు తెలియజేశారు.ప్రజలకు మరియు ప్రభుత్వానికి వారధిగా ఉంటానని ఆమె తెలిపారు.తనకు ఈ పదవి ఇచ్చిన పార్టీ అధిష్టానానికి మరియు కార్యకర్తలకు ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది.పార్టీ పటిష్టతకు మరియు అభివృధి కి తనవంతు కృషి చేస్తానని ఎం పి పి రమణ అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎం పి పి గుగ్గులోతు మోహన్ రావు, ఆరేటి సత్య నారాయణ ,మండల ఎం పి టి సి లు పాల్గొన్నారు.





## లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ

తాడేపల్లిగూడెం (అక్షర విజేత) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో: నియోజకవర్గంలో వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న 49 మంది లబ్దిదారులకు మంజూరైన 29లక్షల 3వేల 526 రూపాయలు విలువ గల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ బుధవారం క్యాంపు కార్యాలయంలో పంపిణీ చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యానికి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అత్యున్నత ప్రాధాన్యం ఇస్తోందన్నారు. అనారోగ్యం కారణంగా పేద, మధ్యతరగతి కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో సీఎం సహాయ నిధిని అందుబాటులో ఉంచి, అవసరమైన ప్రతి ఒక్కరికీ సహాయం అందేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు.

తాడేపల్లిగూడెం నియోజకవర్గంలో ఇప్పటివరకు 708 మంది లబ్దిదారులకు గాను మొత్తం 4కోట్ల 71లక్షల 42వేల 706 రూపాయలు విలువ గల సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ప్రజల పట్ల ప్రభుత్వానికి ఉన్న బాధ్యతాభావానికి నిదర్శనమని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఈతకోట తాతాజీ, బోలిశెట్టి రాజేష్, కూటమి నాయకులు జనసేన టిడిపి బిజెపి కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మూడు కేజీల గంజాయి పట్టివేత ఆరుగురు అరెస్ట్



అక్షర విజేత పెందుర్తి:: బుధవారం పెందుర్తి పోలీసులు భారీగా డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నారు, మూడు కేజీల గంజాయిని పట్టుకుని ఆరుగురు నిందుతులను అరెస్ట్ చేశారు, అక్రమంగా గంజాయి రవాణా జరుగుతోంది అన్న సమాచారం తొ పెందుర్తి పోలీస్ ఇన్స్పెక్టర్ కె.వి.సతీష్ కుమార్ ఆధ్వర్యంలో పెందుర్తి --సరిపల్లి చెక్ పోస్ట్ సమీపంలో నిర్వహించిన తనిఖీల్లో అరుకు నుండి విశాఖ వైపు వెలుతున్న వాహనాలు తనిఖీ చేయగా మూడు కేజీల గంజాయి పట్టుబడింది,దీంతొ ఆరుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని ఒక బెలెరో పాసింజర్ వాహనం, హీరో సూపర్ స్ప్లెండర్ మోటార్ వాహనం, ఆరు సెల్ ఫోన్లు,ను స్వాధీనం చేసుకుని నిందుతులపై ఎన్.డి.పి.ఎస్ యాక్టు ప్రకారం అరెస్ట్ చేసి కేసు నమోదు చేశారు,మాదక ద్రవ్యాల అక్రమ రవాణా, నిల్వ, మరియు విక్రయాలపై పోలీసుల కఠిన చర్యలు తప్పవని పెందుర్తి పోలీసులు హెచ్చరించారు.

## ఎమ్మిగనూరు పట్టణం లొ వై .టీ. పి .ఎల్. క్రికెట్ మ్యాచ్ లో విజేతలకు బహుమతులు అందజేస్తున్న టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు భాస్కర్ల చంద్రశేఖర్




అక్షర విజేత ఎమ్మిగనూరు:
ఎమ్మిగనూరు పట్టణంలోని వివర్స్ కాలనీ మైదానంలో గత 15 రోజులుగా జరుగుతున్న వైటీపీఎల్ (ఎమ్మిగనూరు టౌన్ ప్రైమరీ లీగ్) బుధవారం ముగిసింది. విజేతగా నిలిచిన మహేంద్ర లెవెన్ జట్టు నిలిచింది. విన్నర్ బహుమతి రూ. 60 వేలతో పాటు కప్ ను టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు భాస్కర్ల చంద్రశేఖర్ చేతులు మీదుగా అందజేశారు. రన్నర్ గా నిలిచిన జాలి యంగ్ స్టార్ జట్టుకు రూ. 40 వేలతో పాటు కప్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు బందే నవాజ్, రంగస్వామి గౌడ్, సురేష్ చౌదరి, నవీన్ కుమార్, నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.



## తాడికొండ శ్రీదేవి జన్మదిన వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న మర్రి రాజశేఖర్

తాడేపల్లి అక్షర విజేత
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ చైర్‌పర్సన్, తాడికొండ మాజీ శాసనసభ్యురాలు ఉండవల్లి శ్రీదేవి జన్మదిన సందర్భంగా తాడేపల్లి పట్టణంలోని వి ఎల్ ఫంక్షన్ హాల్‌లో ఆమె అభిమానులు ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్ శ్రీదేవి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ప్రజాసేవలో మరింత ఉన్నత శిఖరాలు అధిరోహించాలని భగవంతుని ఆశీస్సులు ఎల్లప్పుడూ మీపై మీ కుటుంబంపై ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వ్యభిచార గృహం పై దాడి నిర్వాహకురాలు అరెస్ట్

అక్షర విజేత పెందుర్తి:: వెస్ట్ సబ్ డివిజన్ ఎసిపి పర్యవేక్షణలో పెందుర్తి పోలీస్ ఇన్స్పెక్టర్ కె.వి సతీష్ కుమార్ ఆధ్వర్యంలో పెందుర్తి(మేం) క్రిష్ణరాయపురం లో టీచర్స్ కాలనీ లొ ఒక డూప్లెక్స్ ఇంటిలొ వ్యబిచారం నిర్వహిస్తున్నారని సమాచారం అందటంతో మధ్యవర్తుల సమక్షంలో తనిఖీలు నిర్వహించి వ్యబిచారం జరుగుతుందని గుర్తించి నిర్వహుకురాలు సంపతరావు హేమలత ను(46)విటుడు నారి శెట్టి హరిబాబు (27)ను అదుపులోకి తీసుకుని వ్యబిచారం గృహం నిర్వహిస్తున్నందుకు ఐ.టి.పి యాక్ట్ 1956 సెక్షన్ కింద నిర్వాహకురాలు ను, విటుడు హరిబాబు ను అరెస్ట్ చేసి దర్యాప్తు చేపట్టారు, వ్యభిచారానికి గురైన మహిళ కు చట్టప్రకారం రక్షణ మరియు పునరావాసం కల్పిస్తున్నట్లు ఇన్స్పెక్టర్ సతీష్ కుమార్ తెలిపారు, అలాగే ఇటువంటి నేరాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## స్వామి వారి సేవలో బిజేపి రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్

అక్షర విజేత. సింహాచలం::?
శ్రీ శ్రీ శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానాన్ని బుధవారం బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ దంపతులు సందర్శించి అప్పన్న స్వామివారి సేవలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు,ఆలయానికి విచ్చేసిన మాధవ్ దంపతులకు దేవస్థానం మర్యాదల ప్రకారం పర్యవేక్షణా అధికారి కె. వెంకటేశ్వరరావు, పి.ఆర్.ఓ నాయుడు స్వాగతం పలికారు,?ముందుగా ఆలయ సంప్రదాయాన్ని అనుసరిస్తూ భక్తుల కోర్కెలు తీర్చే కప్ప స్తంభాన్ని మాధవ్ దంపతులు ఆలింగనం చేసుకున్నారు,అనంతరం గర్భాలయంలో కొలువై ఉన్న శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకుని, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు,దర్శనం అనంతరం ఆలయ మండపంలో వేద పండితులు నాదస్వర మంగళ వాయిద్యాల నడుమ, వేదమంత్రోచ్చారణలతో వారికి వేద ఆశీర్వచనం అందజేశారు,పర్యవేక్షణ అధికారి కె. వెంకటేశ్వరరావు మాధవ్ ను స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి, స్వామివారి జ్ఞాపికగా స్వామి వారి ఫోటో , ప్రసాదాలను అందజేశారు,ఈ సందర్భంగా మాధవ్ మాట్లాడుతూ.. స్వామివారిని దర్శించుకోవడం పూర్వజన్మ సుకృతమని, రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు.



## శ్రీశైలం తరలిస్తున్న ప్లాస్టిక్ ప్లేట్ల వాహనాన్ని పట్టుకున్న అధికారులు

అక్షరవిజేత, శ్రీశైలం ప్రాజెక్ట్ :
శ్రీశైలం రేంజ్ అటవీ సిబ్బంది శిఖరం చెక్ పోస్ట్ నందు బుధవారం తనిఖీలు నిర్వహించారు. తనిఖీల సమయంలో ఆప్రా 39 ఔా 8674 గల టెంపో వాహనంలో 130 బండిల్స్ ప్లాస్టిక్ ప్లేట్లు మొత్తం 130000 ప్లాస్టిక్ ప్లేట్లు ఉన్నట్లు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు.



గుంటూరు నల్లపాడు మండలనికి చెందిన పల్లె శివ రామకృష్ణ వా/శీ పల్లె రామకృష్ణ రెడ్డి,గుంటూరు నుండి శ్రీశైలం లోని రెడ్ల సత్రానికి ప్లాస్టిక్ ప్లేట్లను తరలిస్తుండగా పట్టుకున్నారు.శ్రీశైలం ప్రాంతం పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా అత్యంత ప్రాధాన్యత గల ఆధ్యాత్మిక మరియు పర్యాటక కేంద్రం కావున, ఇక్కడ ప్లాస్టిక్ వినియోగం వలన అటవీ ప్రాంతానికి, వన్యప్రాణులకు మరియు ప్రకృతి సమతుల్యతకు తీవ్ర నష్టం కలుగుతుంది. అందువల్ల శ్రీశైలం ప్రాంతంలోని అన్ని సత్రాల నిర్వాహకులు, దుకాణదారులు, హటరీటల్ యజమానులు మరియు వ్యాపారులు తప్పనిసరిగా ఈ నిబంధనలను పాటించవలసినదిగా లేనియెడల చట్టపరమైన తగు చర్యలు తీసుకుంటామని ఫారెస్ట్ అధికారులు తెలిపారు.

## సహచర ఉద్యోగి కుటుంబానికి ఆర్థిక సహాయం

అక్షర విజేత విశాఖ బ్యూరో::అనారోగ్య సమస్యలు తొ మరణించిన హెడ్ కానిస్టేబుల్ కుటుంబానికి తోటి సహచర ఉద్యోగులు విశాఖ పోలీస్ కమిషనర్ చేతులమీదుగా ఆర్థిక సహాయాన్ని అందజేశారు, విశాఖ నగర పోలీస్ శాఖ కు చెందిన పీలా అప్పారావు అనారోగ్యం కారణంగా గత నెల 21 వ తేదీన అకాల మరణం చెందారు,అయన భార్య అందురాలు కావడం ఇద్దరు పిల్లలు ఎంబిఏ పూర్తి చేసి ఉద్యోగం లేక ఖాళీగా ఉండటంతో అప్పారావు సహచర ఉద్యోగులు (1998 బ్యాచ్) అందరూ కలిసి లక్షా రెండు వేల ఐదు వందల ఆర్థిక సహాయం అందజేశారు,ఈ సందర్భంగా కమిషనర్ శంఖబ్రత బాగ్చీ మాట్లాడుతూ మరణించిన హెడ్ కానిస్టేబుల్ కుటుంబానికి రావలిసిన సహాయం వీలైనంత తొందరగా వచ్చేటట్లు సంబందిత అధికారులకు ఆదేశాలు జారీ చేశామన్నారు,నగర పోలీస్ శాఖ నుండి తమ కుటుంబానికి ఎటువంటి సహాయం కావాలన్నా తనకు పోన్ చేయాలన్నారు.

